# పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి



పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య

తలుపుల,ఫిబ్రవరి13, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కుర్లి రైతు సేవ కేంద్రం నందు శుక్రవారం వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కృష్ణయ్య కుర్లి రైతు సేవ కేంద్రం బట్రేపల్లి గ్రామం నందు వేరుసెనగ సాగుచేసిన రైతు పంట పొలాలను సందర్శించారు.ఇందులో భాగంగా పంట వేసిన ప్రతి ఒక రైతు పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. అదే విధంగా ప్రతి ఒక్క రైతు తిశితిలీళీ యాప్ ని వారి మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవలసిందిగా తెలిపారు. దీనివలన రాబోయే కాలంలో వారు ఏ పంట సాగు చేశారో వారే నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా వేరుసెనగ పంటలో వాడవలసిన సూక్ష్మ పోషకాల గురించి సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, వ్యవసాయ సహాయ సంచాలకులు కదిరి సనావుల్లా, ఏ ఈ ఓ రాఘవేంద్ర నాయక్ , రైతు సంఘం అధ్యక్షుడు చెన్న కృష్ణారెడ్డి,వీహెచ్ఏ శ్రావణ్ కుమార్, దేవేందర్ రెడ్డి బట్రేపల్లి గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# రెండు ద్విచక్రవాహనాలు ఢీ - ముగ్గురికి తీవ్రగాయాలు



గాయ పడిన రంగప్ప



గాయ పడిన జిలాన్ బాషా

అమడగూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అమడుగూరు నారాయణస్వామి మఠం ప్రధాన కూడలి వద్ద శుక్రవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. పాతిపాలెం గ్రామానికి చెందిన హజరత్ జిలాన్‌బాష భార్యాభర్తలు పాతపాలెం నుండి కదిరికి ద్విచక్రవాహనంలో వెళుతుండగా పేరవాండ్లపల్లి గ్రామానికి చెందిన చిన్నరంగప్ప మరొక ద్విచక్రవాహనంపై వస్తూ ప్రమాదవశాత్తు ఒకరికొకరు ఢీ కొన్నారు. ఈ సంఘటనలో జిలాన్‌బాష కుడికాలు విరగడంతో పేరవాండ్లపల్లి చిన్న రంగప్పతో పాటు వెనుక ఉన్న లక్ష్మినారాయణ కుమారునికి గాయా లయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ గోపాలకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని 108లో కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నారాయణస్వామి మఠం కూడలి వద్ద గతంలో అనేక ప్రమాదాలు జరిగి ఎంతో మంది మృతి చెందారని ఎన్నో దఫాలుగా అధికారులకు చెప్పినా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు వెంటనే చొరవ తీసుకొని ప్రధాన రహదారి కూడలిలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సీజన్ వ్యాధులపై అవగాహన

గాండ్లపెంట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని కటారి పల్లి క్రాస్ నందు మరియు కేజీబీవీ విద్యాలయంలో శుక్రవారం పిల్లలకు చిదరవదులపై మరియు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత శుభ్రత పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూర్తుందని డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా ఉండాలని దోమపుట్టి కూడదు కుట్టకూడదు చిన్నదోమా పెను ప్రమాదం అని దోమతెరలు వాడడం వలన దోమ నుంచి నీటి నిలువలు దోమలకు ఆవాసాలు వేపాకు పొగ వేయడం వలన దోమలపాడు నుంచి తెలియజేశారు మలేరియా డెంగ్యూ జ్వరాలకు జాగ్రత్త వహించాలని మరియు కాంచి చల్లార్చిన నీరు తాగాలని మంచాలవాట్లు ఆరోగ్యకరమైన ఆహారంతో క్యాన్సర్ మా అమ్మని ఎదుర్కోవచ్చని క్రమం తప్పక వైద్య పరీక్షలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తాడిపత్రి మండలంలోని తేరన్నపల్లి 220 కెవి సబ్‌సే ్టషన్‌లో మరమ్మతుల కారణ ంగా శనివారం విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఏర్పడను ందని ట్రాన్స్‌కో ఎఇ వీరాంజ నేయరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరమ్మతుల కారణంగా తాడిపత్రి పట్టణం, పరిసర ప్రాంతాల పరిశ్రమలు, గ్రామాలకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఇందుకు తాడిపత్రి పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల గ్రామీణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగరాదు



సమావేశంలో చర్చిస్తున్న అధికారులు

నంబులపూలకుంట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

నేటి (శనివారం) నుంచి తిమ్మమ్మ మర్రిమాను శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కదిరి ఆర్డిఓ వివిఎస్ శర్మ, కదిరి డిఎస్పీ శివనారాయణస్వామిలు అధికారులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ.. నీటి సౌకర్యం, బారికేట్ల ఏర్పాటు, రద్దీని పురస్కరించుకుని పోలీసు అధికారుల పర్యవేక్షణ తదితర విషయాలపై సలహాలు, సూచనలు అందజేశారు.

# 10 తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలి - ఎంఈఓ నరసింహరాజు




విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహరాజు

శింగనమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని సలకం చెరువు గ్రామలంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లను శుక్రవారం రాత్రి ఎంఈఓ నరసింహరాజు, ఎంఈఓ-2 శివప్రసాద్, పాఠశాల ఇన్‌చార్జ్ అబ్దుల్ సుకూర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు పిల్లల చదువుల గురించి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల్లో మార్కులు పెంచుకోవడానికి తగిన సలహాలు, సూచనలు తెలిపారు. ఈ పరీక్ష సమయంలో పిల్లలకు సెల్‌ఫోన్లు, టీవీ సీరియల్స్ చూడకుండా చేయాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.

# గోశాల నిర్మాణానికి భూమి పూజ



గోశాల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చిన్నకాలువ వీధి శివాలయం వద్ద శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు రూ.2 లక్షలతో గోశాల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శింగనమల ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ ఆదినారాయణ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు వీరాంజినేయులు, సీఎం మునీంద్ర, రాజబాబు, శంకర్, ముంతా వెంకటేష్, డీలర్లు వెంకటనారాయణ, మసూద్‌వలి, కాయల సురేష్ యాదవ్, కాయల మహేష్ యాదవ్, జడేజా, శంకర్‌నారాయణ, ఏపిఓ భాగ్యలక్ష్మి, ఇసి దామోదర్, పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


# డ్రోన్ నిఘాతో అసాంఘిక కార్యకాలపాలకు అడ్డుకట్ట - ఎస్సై మల్లికార్జునరెడ్డి



ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాలకు డ్రోన్‌తో అడ్డుకట్ట వేస్తామని ఎస్సై మల్లికార్జునరెడ్డి ప్రజలకు తెలియచేశారు. మండల కేంద్రంలోని చెరువుకట్ట, ఎంపిడీఓ కార్యాలయం వెనుక ఉన్న గుడిసెలు ఇతర ప్రాంతాల్లో శుక్రవారం డ్రోన్ కెమరాతో పరిశీలించారు. అనుమానాస్పద ప్రదేశాల్లో రేయింబవళ్లు డ్రోన్ నిఘా ఉంటుందని, పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, కోళ్ల పందేం ఇతర బహిరంగ ప్రదేశాల్లో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్సై మల్లికార్జునరెడ్డి ప్రజలకు సూచించారు.

# కంప్లి ఉత్సవంలో లిడ్కర్ అధ్యక్షుడు ముంద్రగి నాగరాజ్.



లిడ్కర్ అధ్యక్షుడు ముంద్రగి నాగరాజ్ సన్మానిస్తున్న దృశ్యం.

బళ్లారి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: కంప్లి నియోజకవర్గ ఎమ్మెల్యే జె.ఎన్. గణేష్ నిర్వహించిన కంప్లి ఉత్సవంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ తో కలిసి బళ్ళారి సిటీఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిడ్కర్ అధ్యక్షుడు ముంద్రగి నాగరాజ్ సన్మానించి గౌరవించారు. వేదికపై మాజీ మంత్రి మరియు ప్రస్తుత ఎమ్మెల్యే బి. నాగేంద్ర మరియు బళ్ళారి నగర నారా భరత్ రెడ్డి, కంప్లీ ఎమ్మెల్యే గణేష్ హాజరయ్యారు.


# సీజన్ వ్యాధులపై అవగాహ న

గాండ్లపెంట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని కటారి పల్లి క్రాస్ నందు మరియు కేజీబీవీ విద్యాలయంలో శుక్రవారం పిల్లలకు చిదరవదులపై మరియు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత శుభ్రత పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూర్తుందని డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా ఉండాలని దోమపుట్టి కూడదు కుట్టకూడదు చిన్నదోమా పెను ప్రమాదం అని దోమతెరలు వాడడం వలన దోమ నుంచి నీటి నిలువలు దోమలకు ఆవాసాలు వేపాకు పొగ వేయడం వలన దోమలపాడు నుంచి తెలియజేశారు మలేరియా డెంగ్యూ జ్వరాలకు జాగ్రత్త వహించాలని మరియు కాంచి చల్లార్చిన నీరు తాగాలని మంచాలవాట్లు ఆరోగ్యకరమైన ఆహారంతో క్యాన్సర్ మా అమ్మని ఎదుర్కోవచ్చని క్రమం తప్పక వైద్య పరీక్షలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు


# వైభవంగా సిద్దిబాషా దర్గా ఉరుసు ఉత్సవాలు

## - గలప్, చాదర్ సమర్పించిన మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి



చాదర్ తీసుకొస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి



ప్రార్థనల్లో పాల్గొన్న జె.సి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సిద్ధిబాషా దర్గాలో ఊరుసు ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి గలప్, చాదర్‌ను తీసుకొని మేళతాళాల మధ్య సిద్ధిబాషా దర్గా వద్దకు చేరుకొని మహా సమాధికి సమర్పించారు. ప్రతి ఏడాది సిద్దిబాషా ఉత్సవాల సందర్భంగా జె.సి నివాసం నుండి గలప్, చాదర్ తీసుకొని వచ్చి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అధ్యక్షులు, డైరెక్టర్లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘిస్తే జైలుకే

## - తాడిపత్రి పోలీస్ సబ్‌డివిజన్‌లో ముగ్గురు వ్యక్తులకు రిమాండ్ - ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి



మాట్లాడుతున్న ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

బైండోవర్ ఉల్లంఘిస్తే జైలుకెళతారని, తాడిపత్రి పోలీస్ సబ్ డివిజన్‌లోని పెద్దపప్పూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు, తాడిపత్రిటౌన్‌లో ఒకరు బైండోవర్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్‌పి రోహిత్ కుమార్‌చౌదరి పేర్కొన్నారు. టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 35 మంది రౌడీషీటర్లు బైండోవర్ ఉల్లంఘించినట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. వారు మరొకసారి బైండోవర్ నిబంధనలను ఉల్లంఘిస్తే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతామన్నారు. తాడిపత్రిలో దాదాపు 800 మం దికి పైగా రౌడీషీటర్లు ఉన్నా రని వారు సత్ప్రవర్త నతో మెలిగితే పోలీసులు పట్టించు కోరన్నా రు. ఏవైనా అసాంఘి క కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. 60 ఏళ్లకు పైబడిన రౌడీషీటర్లపై నిబంధ నల ప్రకారం వారు సత్ప్ర వర్తనతో మెలి గితే తొలగించడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ఆరోహణ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# చలో మంగళగిరి చేనేత గర్జన జయప్రదం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

యాడికి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఈ నెల 22న నిర్వహించనున్న చలో మంగళగిరి చేనేత గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి పోస్టర్లను శుక్రవారం యాడికి మండల కేంద్రంలోని శ్రీమార్కండేయస్వామి ఆలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పామిశెట్టి గోవిందు, జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ మామిళ్ళ నారాయణస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమశేఖర్, పట్టు చీరలు ఉత్పత్తిదారులు పళ్ళ చితంబరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతలకు రాష్ట్ర బడ్జెట్‌లో 2 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, నేతన్న నేస్తం 25 వేల రూపాయలు ఇవ్వాలని, చేనేతలకు ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు అమలు చేయాలని, చేనేతలకు ముడి పట్టు 50 శాతం రాయితీతో ఇవ్వాలని, ఆదరణ పథకం కింద చేనేతలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక మగ్గం పరికరాలను ఇవ్వాలని, చేనేత మహిళలకు ప్రసూతి సమయంలో ఆరు నెలలపాటు నెలకు 5 వేల రూపాయలు ఇవ్వాలని, ఇళ్లు లేని చేనేతలకు మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇవ్వాలని, చేనేతలకు వర్క్ షెడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన చేనేత కార్మికులకు ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు చేయాలని, చేనేతపై జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలని, చేనేత కార్మికు లు తయారుచేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయా లని, చేనేత కార్మికులకు ముద్ర రుణాలు 5 లక్షల రూపాయలు 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలని, చేనేత 11 రకాల 1985 రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిచెర్ల శ్రీనివాసులు, లింగం చంద్రశేఖర్, పురుషోత్తం, జూటూరు రఫీ, చేనేత కార్మికులు పుట్లూరు నరసింహయ్య, రంగం ఓబులయ్య, పులికొండ, రామరాజు, పామిశెట్టి జయరాముడు, ఉడుముల సంజీవులు, చింతా నాగేశ్వరయ్య, అచ్చుకట్ల హాజీపీరా, సోమశేఖర్, పెద్దకోట్ల శ్రీనివాసులు, కోదండరావ్, జానపాటిస్వామి, పోసా చౌదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్‌పి



క్రీడాకారులను అభినందిస్తున్న జిల్లా ఎస్‌పి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తైక్వాండోలో ప్రతిభ కనబరిచి తాడిపత్రికి గర్వకారణంగా నిలిచే విధంగా చింతా సాయి, నరసింహరెడ్డి, గౌతమ్‌కుమార్‌రెడ్డి. యశస్వి, భారతిలు తమ అసాధారణ ప్రతిభతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నోబెల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించి జిల్లా ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి పి.జగదీష్ రికార్డు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి వారి కృషిని ప్రశంసించారు. చిన్న వయసులోనే ఇంతటి సాహసం, క్రమశిక్షణ, ధైర్యం ప్రదర్శించడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి సాధన చేస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో కూడా చోటు సంపాదించే స్థాయికి ఎదగాలని ఎస్‌పి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఇందుకు ప్రధాన కారణమైన అయాన్ తైక్వాండో కోచ్‌లు, తల్లిదండ్రుల సహకారం, పిల్లల నిరంతర సాధన, త్యాగం, పట్టుద ల ఈ రికార్డుల వెనుక ఉన్న నిజమైన బలం అని పలువురు ప్రశంసించారు. ఈ రికార్డులు మన జిల్లాకు గర్వకారణమన్నారు. మార్షల్ ఆర్ట్స్‌కు మరింత గుర్తింపుగా భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తాయని క్రీడా వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ సందర్భంగా స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు శివయ్య, కార్యదర్శి తైక్వాండో సాయిలు రికార్డు సాధించిన క్రీడాకారులను అభినందించారు. పిల్లల విజయంలో అసోసియేషన్ మార్గదర్శకత్వం, అయాన్ తైక్వాండో అకాడమీ శిక్షణ, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో జిల్లా నుంచి మరిన్ని జాతీయ అంతర్జాతీయ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ రావాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తాడిపత్రి నుంచి తైక్వాండో రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రికార్డులు సాధించడం భవిష్యత్ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని క్రీడాభిమానులు, తల్లితండ్రులు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సింహవాహనంపై దర్శనమిచ్చిన శ్రీబుగ్గరామలింగేశ్వరుడు



సింహ వాహనంపై పరమే శ్వరుడు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి శుక్రవారం రాత్రి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మహేష్ శర్మ, రవిశర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఇందులో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవాచనము, సంపుటిత లక్ష్మీ పవనము, పరివారదేవతా హోమాలు, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకర య్య శర్మ, గిరిశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహిం చారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజ నేయస్వామి, నవగ్రహాలకు అర్చ కులు నందుస్వామి, రామకృష్ణ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామివారు సింహ వాహ నంపై పురవీధుల్లో విహరించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహ న్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి భద్రతా ఏర్పాట్లపై ఆలయం కమిటీతో చర్చించిన టౌన్ సిఐ



శివరాత్రి భద్రత ఏర్పాట్లపై ఆలయ కమిటీతో చర్చిస్తున్న టౌన్ సిఐ

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని వారిని నియంత్రించేందుకు చేపట్టాల్సి న భద్రతా ఏర్పాట్లపై పట్టణ సిఐ ఆరోహణరావు ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, ఇఒ రామాంజనేయులుతో శుక్రవారం చర్చించారు. ఆలయం వద్దకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చినప్పుడు తోపులాట జరగకుండా భారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని సిఐ దృష్టికి ఆలయ కమిటీ వారు తీసుకొచ్చారు.

పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తే భక్తులను నియంత్రించేందుకు అవకాశం వుంటుందని ఆలయంలో ఎక్కడెక్కడ పోలీసులను వుం చాలో చర్చించి ఆదేశాలు ఇస్తామన్నారు. శివరాత్రి రోజు ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆలయ కమిటీ సభ్యులు సిఐ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రం లో పలు ప్రాంతాల్లో జరిగిన తోపులాటలను దృష్టిలో వుంచు కుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలియచేశారు.

# శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి పంచామృతాభిషేకాలు



శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

పెద్దవడుగూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పెద్దవడుగూరులో వెలసిన కోట శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు స్వామివారికి పంచామృతం, పండ్ల రసములతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పుష్పాలు, తులసిదళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తాదులు భగవద్గీత పారాయణము, విష్ణు సహస్రనామ పారాయణము గావించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాత్రికి భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

06ATP27_06ATP27.qxd 13-02-2026 PM 10:40 Page 1



## శిఖర కలశ ప్రతిష్ఠాపన మహోత్సవం

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



కలశ ప్రతిష్ఠ కార్యక్రమంలోని దృశ్యాలు, కలశ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన భక్తాదులు

చెన్నేకొత్తపల్లి మండలంలోని మేడా పురం గ్రామంలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక బ్రాహ్మణ వీధిలోని పురాతన శివాలయం శిఖర కలిస ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని బ్రాహ్మణ వీధిలో కొన్ని దశాబ్దాల క్రితం అతి పురాతనమైన చిన్నపాటి గుడిని నిర్మించి అందులో శివలింగాన్ని ప్రతిష్టించారు భక్తులు, అభిషేకాలు నిత్య పూజ చేసేవారు ఈశ్వరుని గుడి పురాతనంగా ఉండటంతో భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకుడు బండా శ్రీనివాసులు ముందుకు వచ్చి దాతల నుండి కొద్దిమేరకు విరాళాలు సేకరించి ఈశ్వరుని గుడిని దాతల సహకారంతో మరమ్మత్తు చర్యలు చేపట్టారు శివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం వేద పండితుల మంత్రోచ్చారణలతో హోమం నిర్వహించారు. అదేవిధంగా శుక్రవారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ గోపురం పై కలశ ప్రతిష్ఠ గావించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆలయ శిఖరం పై కలశ ప్రతిష్ఠ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి కాయ కర్పూరాదులను సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాదములు అందించారు.

## అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు- తహశీల్దారు

అగళి ఫిబ్రవరి13 ప్రభాతవార్త

వార్త ప్రభావం

" చెరువు మట్టి ఎంచక్కా కర్ణాటక " కు అనే శీర్షికన ప్రభాతవార్తలో వెలువడిన కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించి తాసిల్దార్‌కు చెరువులో అనుమతి లేకుండా మట్టిని తరలించే వారిపై శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుండి చెరువు మట్టితో పాటు ఇసుకను అక్రమంగా కర్ణాటక తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తాసిల్దార్‌కు ఆదేశాలను పంపారు. ఆదేశాల మేరకు తాసిల్దార్ సుబ్బారావు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి అక్రమంగా మట్టిని తరలించే వారిపై చర్యలు తీసుకుంటామని చెరువు మట్టి అవసరమైన వారు ఇరిగేషన్ అధికారులతో అనుమతి తీసుకోవాలన్నారు

## పాఠశాల మరుగుదొడ్లను పరిశీలించిన ఎంపిడిఓలు

అగళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



పాఠశాల మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న ఎంపీడీవోలు

అగళి మండల కేంద్రం లో మోడల్ విలేజ్ వెరిఫికేషన్ నిర్వహించడమైంది, వెరిఫికేషన్ అధికారి రొళ్ల ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి హాజరై చెత్తనుండి సంపద కేంద్రము, ప్రాథమిక పాఠశాల మరుగుదొడ్లు, అంగన్వాడి కేంద్రం, అగళి మండలకేంద్రంలోని కొన్ని కుటుంబాల మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడిఎఫ్ ప్లస్ అంటే-కేవలం బహిరంగ మలవిసర్జన లేని గ్రామమే కాకుండా, చెత్త నిర్వహణ, ద్రవ వ్యర్థాల నిర్వహణ వంటి పారిశుద్ధ్య సదుపాయాలు ఉన్న గ్రామంగా తీర్చిదిద్దడమే దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగళి ఎంపీడీవో జి.గంగాధర్, పిడిఓ రంగనాథ్, రొళ్ల ఎమ్మార్సి శ్రీనాథ్, అగళి ఎంఆర్‌సి వెంకటేష్ బాబు, రొళ్ళ ఎంఆర్‌సి కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠ

- ప్రతిష్ఠ ఉత్సవాలలో పాల్గొన్న ఎంపి పార్థసారధి, పరిటాల శ్రీరామ్, కర్ణాటక మాజీ మంత్రి వెంకటరమణప్ప

రామగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త





అతిదులను ఆలయం వద్ద సన్మానిస్తున్న ఎగువపల్లి గ్రామస్తులు



పరిటాల శ్రీరామ్‌కు స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

మండలంలోని నసనకోట పంచాయితీ కొత్తగెరి (ఎగువపల్లి) మారెమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం భక్తి శ్రద్దలతో జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ఠోత్సవానికి హిందూపురం ఎంపి బికె. పార్థసారధి, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, కర్ణాటక మాజీ మంత్రి వెంకటరమణప్పతోపాటు పలువురు హాజరయ్యారు. ఉదయం ప్రాత:కాల అర్చనలు, నవగ్రహ, బోమాదులు, విగ్రహస్థాపన, ప్రాణప్రతిష్ఠ, కుంభాభిషేకం, విశేష అలంకారం, గోదర్శనం, జ్వాలాదర్శనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠకు వెంకటాపురం, నసనకోట, గంగంపల్లి, కొత్తగాదికుంట, దుబ్బార్లపల్లి, పేరూరు తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులను సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకునేందుకు వేలాదిగా వచ్చారు. క ఒత్తగేరికి చెందిన పరిటాల సుధాకర్‌తోపాటు గ్రామస్తులు అక్కడ ఎలాంటిలోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేశారు.

## 15న తమ్మడేపల్లిలో మైలార లింగేశ్వర స్వామి ధోణిపూజ

అమరాపురం పిబ్రవరి 13ప్రభాతవార్త

మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామం నందు వెలసిన శ్రీ మైలారలింగేశ్వర స్వామి దేవాలయం నందు ఈనెల 15న ఆదివారం శ్రీ మైలార లింగేశ్వర స్వామి ధోణి పూజ కార్యక్రమాన్ని తమ్మడేపల్లిగుడికట్టుకు చెందిన అన్నదమ్ముల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు పూజారులు, యజమానులు హనుమంతరాయ,శివలింగప్ప, మాజీ ఎంపిటిసి లింగరాజు,పల్లప్ప, సి. నాగేంద్రప్ప,ఈరక్యాతప్ప,మల్లికార్జున, తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా మైలారలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి విశేష పూజలు అనంతరం దేవాలయానికి చెందిన గొరవయ్యలచే దోణిపూజ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అదేవిధంగా వచ్చేసే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినట్లు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చెరువులు వాగుల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలి

జాయింట్ కలెక్టర్ ఎం.మోర్య భరద్వాజ్..

పుట్టపర్తి(కలెక్టరేట్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జెసి మోర్య భరద్వాజ్



పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు

జిల్లాలోని అన్నిచెరువులు,వంకలు, వాగుల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఎఫ్‌టిఎల్ (ఫుల్‌ట్యాంక్‌లెవెల్), బఫర్‌జోన్‌లను సమగ్రంగా సర్వేచేసి గుర్తించాలని, అక్రమ ఆక్రమణలపై నోటీసులు జారీచేసి వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎం. మోర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో వర్చువల్‌గా జాయింట్‌కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి వాచ్‌డాగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జలవనరుల పరిరక్షణే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలనిసూచించారు. చెరువులు, వాగుల పై జరుగుతున్న అక్రమనిర్మాణాలు వరదలు, నీటికొరతకు కారణమవుతాయని పేర్కొంటూ, చట్టపరమైన విధానాల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ధర్మవరం కొట్నూరు పరిగి ఓ .డి.చెరువు మొదలగు చెరువుల యందు ఉన్న ఆక్రమణదారులను వారి సామాజిక ఆర్థిక స్థితగతులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సాగు దార్ల ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. అదేవిధంగా పుట్టపర్తి చిత్రావతి నది ఆక్రమణలపై కోర్టు కేసులను పరిశీంచాలనిఅన్నారు. చెరువు మట్టితవ్వకాలపై కఠినంగా వ్యవహరించాలని రైతుల పొలాలకు అనుమతి ఇరిగేషన్ వారి నుండి పొందాలని తెలిపారు.ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌ల సరిహద్దులను స్పష్టంగా గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ఆక్రమణదారులకు ముందుగా నోటీసులు సర్వ్ చేసి, సంబంధిత శాఖల సహకారంతో తొలగింపులు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్, ఆనందకుమార్, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, ఇరిగేషన్ శాఖ ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు, ఇతర మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు పదవ తరగతి కీలకం



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఎంఈఓ ఎర్రిస్వామి

వజ్రకరూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలంటే పదవ తరగతి పరీక్షలు కీలకమని ఎంఈఓ ఎర్రిస్వామి విద్యార్థులకు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభ పాటవాలను పరీక్షించారు. పరీక్షలలో విద్యార్థులు పాటించాల్సిన మేలకువల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100 ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళికతో విద్యను బోధిస్తున్నామన్నారు. డీ గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహిస్తు వారు ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సుచి సుబ్రత తో పాటు రుచికరంగా విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య

బత్తలపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు

అనారోగ్యానికి గురై కాలి గాయం సెప్టిక్ కావడంతో నొప్పి భరించలేక వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలం లోని జలాలపురం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని జలాలపురం గ్రామానికి చెందిన తాటిచెర్ల లక్ష్మన్న(76) గత రెండు రోజులు క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.గత రెండు సంవత్సరాలుగా కాలికి గాయం కావడంతో నయం కాకపోగా నొప్పి భరించలేక ఇంటిలో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని భార్య తాటిచెర్ల గుర్రమ్మ, మృతుని కుమారుడు తాటిచెర్ల జయపాల్ ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 15న మహా శివరాత్రి సందర్బంగా గవిమఠంలో ప్రత్యేక పూజలు

- మఠం సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్



ఉరవకొండ గవిమఠ సంస్థానం

స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం బహుళ త్రయోదశి ఈనెల 15న ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో గవి సిద్దేశ్వరస్వామి ఆలయం, జగద్గురు నాదరగడ్డ చెన్నబసవరాజేంద్ర మహాస్వామి సన్నిధిలో చంద్రమౌళీశ్వరస్వాముల వారికి ప్రత్యేక పూజలు కొనసాగుతాయని మఠం దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మఠం తొలి పీఠాధిపతి యాదవగిరి శూన్య సింహాసనాధీశ్వరులు జగద్గురు కర్తృ కరిబసవ రాజేంద్ర మహాస్వామి కృపతో 8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి ఆజ్ఞానుసారం ఉదయం 5 గంటలకు సుప్రభాతము, అనంతరం రుద్రాభిషేకం, రాత్రి 11 నుండి 12 గంటల వరకు బిల్వార్చన, లింగోద్భవము, 1 గంట నుండి ఉదయం 6 గంటల వరకు భజన కార్యక్రమాలు 16వ తేదీన సోమవారం ఉదయం మహా మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని చంద్రమౌళీశ్వరస్వామి కృపకు పాత్రులు కావాలని సహాయ కమీషనర్ కోరారు.

## మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మంత్రి పేరును లాగడం దారుణం

- వైఎస్సార్‌సీపీ నాయకులపై మండిపడిన తెలుగుదేశం పార్టీ నాయకులు - పెన్నహోబిళ క్షేత్రంలో ఎర్రమట్టి తరలింపునకు తవ్విక గుంతల పరిశీలన

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



అక్రమ మట్టి తవ్వకాల సందర్భంగా ఏర్పడిన గుంతను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీ నాయకులు తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మట్టి తవ్వకాల వ్యవహారంలోకి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేరును లాగడం దారుణమని తెలుగుదేశం పార్టీ నాయకులు వాపోయారు. శుక్రవారం మండల పరిధిలోని పెన్నహోబిళ క్షేత్రంలో మట్టి తరలింపు కోసం తవ్విన గుంతలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నరిశేటి విజయభాస్కర్, సీనియర్ నాయకులు రేగటి నాగరాజు, పార్టీ కార్యదర్శి మోపిడి గోవిందు తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధివైపు నడిపిస్తున్న నాయకుడిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం వైఎస్సార్‌సీపీ నాయకుల అసహనానికి, బురదచల్లె తత్వానికి అద్దం పడుతోందన్నారు. పవిత్ర పెన్నహోబిళ క్షేత్రంలో మట్టి తవ్వకాలపై అశోక్‌కుమార్ లేనిపోని ఆరోపణలు చేస్తూ మభ్యపెట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. స్వయంగా తానే ఆలయానికి చెందిన ఒక అధికారికి ఫోన్‌చేసి మనవాళ్లే మట్టి తవ్వుకుంటారని చూసీ చూడనట్లు ఉండాలని చెప్పి మరోవైపు తెలుగుదేశం పార్టీ నాయకులపై ఆరోపణలు చేశారన్నారు. తనకు ఆయన ఫోన్ చేసిన మాట వాస్తవమేనని సదరు అధికారి అంగీకరించారని దీనిపై ఆయన ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అక్రమ మట్టి తవ్వకాలపై అనేక అరోపణలు వచ్చాయన్నారు. భూ కబ్జాల కేసులు ఎవరిపై నమోదయ్యాయో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రామకృష్ణ, సుధాకర్, రాజశేఖర్, తిమ్మారెడ్డి, రఘురాం, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు..

కొత్తచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో శనివారం మన ఆంధ్రప్రదేశ్ తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు శనివారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు నిర్వహించబడతాయని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రెడ్డి బాలాజీ తెలిపారు దివంగత నేత దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు అలంకరణతో జయంతి వేడుకలు నిర్వహించబడతాయి ఈ కార్యక్రమానికి జిల్లాలోని జిల్లాఅధికారులు ప్రజా ప్రతినిధులు దళిత సంఘ నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థుల ఎంపిక

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థులు

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల1వతేదీన నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్టు పాఠశాల హెడ్మిసెస్ సుజాత తెలిపారు. పాఠశాలలో 8వతరగతి చదువుతున్న మహీధర్, ఆర్. వరుణ్‌లు జిల్లాస్థాయి షూటింగ్ బాల్ పోటీలో ఉత్తమ ప్రతిమ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.ఈనెల 14,15 తేదీలలో పల్నాడు జిల్లాలోజరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ విద్యార్థులను శుక్రవారం పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

## రిటైర్డ్ జాగిలం"శాండీ "కు ఘనంగా అంత్యక్రియలు

పుట్టపర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



జాగిలం శాండీ మృత దేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

జిల్లా పోలీస్ శాఖకు 2013 నుండి విశేష సేవలందించి, 2024 నవంబర్ 30న పదవీ విరమణ పొందిన శాండీ అనే పోలీస్ జాగిలం శుక్రవారం వయో భారంతో సాధారణ మృతి చెందింది. దీంతో జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాలమేరకు, ఏఆర్ డీఎస్పీ,శ్రీనివాసులు ఆర్.ఐలు, మహేష్, వలి, రవికుమార్‌లు శాండీ" పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీస్ శాఖకు శాండీ సేవలు చిరస్మరణీయమని డీఎస్పీ శ్రీనివాసులు కొనియాడారు. జాగిలం మృతికి సంతాప సూచకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిముషాలు మోనం పాటించారు. హ్యాండ్లర్ చెన్నప్ప హెచ్ సి ( 2254) పలు వివిఐ.పిల బందోబస్తు విధులు, సి.ఎం బందోబస్తు విధులు, సమర్థంగా విధులు నిర్వహించి పలువురి ప్రశంశలు పొందింది. అంతేకాకుండా అసెంబ్లీ బందోబస్తు విధుల్లో, ఎన్నికల కౌంటింగ్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకుంది. పోలీస్ లాంఛనాల తో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్, ఏఆర్ , బి.డి టీం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిల్టర్ బెడ్స్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

గుంతకల్లు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఫిల్టర్ బెడ్స్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ లక్ష్మీదేవి

పట్టణ శివారులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద ఫిల్టర్ బెడ్స్‌ను మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి శుక్రవారం ఉదయం పరిశీలించారు. అంతకు ముందు 33వ వార్డు బెంచ్ కొట్టాలలో పారిశుద్ధ్య పనులు, కాలువల శుభ్రతను పరిశీలించి, డోర్ టు డోర్ చెత్త సేకరణపై శానిటరీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 18వ వార్డు వాల్మీకినగర్‌లో జరుగుతున్న డి-సిల్టేషన్ పనులను పర్యవేక్షించారు. ఆమె వెంట ఏఈ ప్రతాప్, తదితరులు ఉన్నారు.

## మడకశిర రెవెన్యూ డివిజన్ లో తొలి రెవెన్యూ కోర్టు..

మడకశిర టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



రెవిన్యూ కోర్టులో ప్రజల నుండి వినతి పత్రాలను అందుకుంటున్న ఆర్డిఓ ఆనంద్ కుమార్

మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తర్వాత మొట్టమొదటి సారిగా రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో రెవెన్యూ కోర్టు నిర్వహించరు. రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం ప్రారంభమైన ఈ కోర్టులో డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి స్వీకరించిన రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిశీలించారు. భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇఖాతా సవరణలు, భూ క్రయ విక్రయాల నమోదు, ఇతర రెవెన్యూ అంశాలపై వినతులు స్వీకరించి, సంబంధిత తహసీల్దార్లు, ఇతర అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి . ఆనంద కుమార్ మాట్లాడుతూ : మడకశిర నియోజకవర్గం లో కొత్తగా ఏర్పడిన మడకశిర డివిజన్ ప్రజలకు వేగవంతమైన పారదర్శకమైన నాణ్యమైన రెవెన్యూ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నమన్నారు. ప్రతి ఒక్కరి సమస్యను న్యాయబద్ధంగా, సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర డివిజనల్ కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజినీనాయుడు జయంతి వేడుకలు

గుత్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో శుక్రవారం సరోజినీనాయుడు 147వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా, గవర్నరుగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. కవయిత్రిగా ఆమె చేసిన సాహిత్య కృషికి గాంధీ ఆమెను దేశ నైటింగేల్ అని పిలిచేవారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి కుళ్లాయిబాబు, దేవదాస్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, ఓబులేసు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ రీసర్వే గ్రామసభపై అవగాహన కార్యక్రమం

గుడిబండ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో తహశీల్దారు శ్రీధర్ ఆధ్వర్యంలో భూ రీసర్వే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిగతుర్పి గ్రామంలో త్వరలో ఆధునిక సాంకేతికతతో ప్రభుత్వం రైతుల భూములను రీసర్వే చేయాలని నిర్ణయించిందని కావున రైతులు సర్వేయర్ లకు సహకరించాలని కోరారు అలాగే భూ రీసర్వే జరిగేటప్పుడు రైతులు తమ ఆధార్ కార్డు, ఫోటోలు, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్,తమ భూములకు సంబంధించిన పత్రాలను అధికారులకు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు రామ్ భూపాల్ రెడ్డి,ఆర్ఐ నేలకోటప్ప, సర్పంచ్ శివరుద్రమ్మ, మండల సర్వేయర్ ఫణి కిషోర్, విఆర్ఓ రాధామణి, సర్వేయర్ లు సునీత, నాగభూషణ్,దేవన్న, రవికుమార్,చేతన్, హనుమంతరాయ, మంజునాథ్, రమేష్,పవన్,సర్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి టిజి భరత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ శ్రీనివాసమూర్తి

గుడిబండ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



టిజి భరత్‌తో మాట్లాడుతున్న శ్రీనివాసమూర్తి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి శుక్రవారం అమరావతి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి జి భరత్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కర్నూలు తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్‌గా విధులు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాస్ మూర్తి, మంత్రి టిజిభరత్‌లు కర్నూలులో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలపై చర్చించారు.

## మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఓటర్ల జాబితాల శుద్ధీకరణ(ఎస్ ఐ ఆర్)లో భాగంగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ముందస్తు సంసిద్ధత చర్యలపై జిల్లా కలెక్టర్ అన్ని నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా డెమోగ్రాఫికల్లీ సిమిలర్ ఎంట్రీస్ (డి ఎస్ ఈ) పరిశీలనలో పురోగతి, రోజువారీ క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార స్థితిపై సమీక్షించారు. ఎన్నికల రోల్స్ ఖచ్చితత్వం, పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్ త్వరితగతిన పరిష్కరించి, ప్రతి దశలో సమగ్ర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అందరు ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## నేడు గోరంట్ల వానవోలు సబ్ స్టేషన్ల పరిధిలో కరెంట్ కట్

గోరంట్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



గోరంట్ల పట్టణంతోపాటు వానవోలు కరెంటు సబ్స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ కోతలు ఉంటాయని విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. గోరంట్ల మరియు వానవోలు సబ్ స్టేషన్లలో శనివారం మరమ్మతుల్లో భాగంగా పాత పరికరాలను తొలగించి కొత్త పరికరాలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఈ కరెంటు కోతలు విధిస్తున్నామని ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

09ATP27_09ATP27.qxd 13-02-2026 PM 10:41 Page 1



# హలుకూరులో క్రికెట్ టోర్నీ ప్రారంభించిన ఎస్ఐ

అమరాపురం ఫిబ్రవరి 13ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎస్ఐ దృశ్యం

మండల పరిధిలోని హలుకూరు గ్రామం నందు శివరాత్రి పండుగ సందర్భంగా హలుకూరు క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను శుక్రవారం అమరాపురం ఎస్ఐ వలిభాష ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా అమరాపురం ఎస్ఐ వలీ భాష, మాజీ టిడిపి పంచాయతీ కన్వీనర్ చన్న బసప్ప , మాజీ డీలర్ శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షుడు హలుకూరు నాగరాజు, చిట్ట నడుకు నాగరాజు, హలుకూరు రఘు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కిషోర్, గురుపాద, సాగర్, నాగరాజు, ఓంకార్ లు పాల్గొన్నారు. టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్సై మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ముఖ్యంగా క్రీడలు మానసిక ప్రశాంతతను అందజేస్తాయన్నారు. క్రీడాకారులు గెలుపు,ఓటమిని సమానంగా స్వీకరించాలని ఆయన ఆయన పిలుపునిచ్చారు. ప్రశాంత వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఇలాంటి క్రీడా పోటీలను గ్రామాలలో నిర్వహించడం పట్ల యువతను మరియు నిర్వాహకులను ఎస్ఐ అభినందించారు. ప్రస్తుతం ఐటీ ప్రపంచంలో యువత సెల్ ఫోన్లను కేవలం మంచి పనులకు మాత్రమే వినియోగించి ఎల్లవేళలా ఫోన్లవాడకాన్ని తగ్గించాలని ఆయన కోరారు. మద్యం, మత్తు పదార్థాలు తదితర దురాలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా బ్యాటింగ్ చేసి ఎస్సై టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. ప్రథమ బహుమతి దాతఅమరాపురం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ ఆధ్వర్యంలో 25 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి దాత హలుకూరు పంచాయతీ మాజీ టిడిపి కన్వీనర్ చన్న బసప్ప అజ్జన కట్టే ఫ్యామిలీ ఆధ్వర్యంలో15వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని యువకుల సహకారంతో ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు వర తెలిపారు. ప్రారంభం రోజు 8 జట్లు క్రికెట్ పోటీల్లో పాల్గొన్నట్లు ఈ పోటీలను మూడు రోజులపాటు నిర్వహిస్తామని వారు తెలిపారు. విచ్చేసిన ప్రముఖులకు నిర్వాహకులు శాలువా పూలమాలలతో సన్మానం చేశారు.

# తాగునీటి సమస్య రాకుండా ముందస్తు స్టార్టర్ మోటర్ పంపిణీ

అగళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



స్టార్టర్ మోటర్ పంపిణీ చేస్తున్న దృశ్యం

వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి నియోజక వర్గానికి ముందస్తుగా 29 మోటర్ స్టార్టర్ పంపు సెట్టుపైపులను, కేబుల్వైర్లను తెప్పించారని, అందులో భాగంగా, మండల పరిధిలోని పి.బ్యాడిగెర, ఇరిగేపల్లి, అల్లికెర, ఇనగలూరు తదితర పంచాయితీలకు మోటారు స్టార్టర్లను తహశీల్దారు సుబ్బారావు, జడ్పిటిసి ఉమేష్, ఎంపిటిసి రేణుకా కామరాజు పంపిణీ చేశారు. వీటిని కొత్తబోర్లకు అమిర్చ ప్రజలకు నీటి సరఫరాకు ఉపయోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు, ఎంపిటిసి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పి.బ్యాడిగెరలో రెవెన్యూ గ్రామ సభలు

## - హాజరైన తహశీల్దారు, జడ్పిటిసి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

అగళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.బ్యాడిగెర పంచాయితీలో రీ సర్వేపై ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వే జరుగుతోందని అందులో భాగంగా అగళి మండలంలో ప్రస్తుతం మూడు పంచాయితీల్లో ఈ కార్యక్రమం మొదలైందని వారు తెలిపారు. ఈ రీ సర్వే వల్ల రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, సర్వేయర్ మారుతి, రంగనాథ్, విఆర్ఓ రాజకుమారి, కార్తిక్, లిఖిత్, సర్పంచు, పంచాయితీ కార్యదర్శి ఎంపిటిసి సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా అల్పాహారం ఏర్పాటు

అగళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



విద్యార్థులకు అల్పాహారం ఇస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఇరిగేపల్లి ఉన్నతపాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా పబ్లిక్ పరీక్షల నిమిత్తం తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సందర్భంగా ఇరిగేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అల్పాహారం ఏర్పాటు చేసి విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు.

# శివరాత్రికి ఏర్పాట్లు చేస్తున్న పోలీసులు

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



గౌసిద్దేశ్వర ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిఐ వెంకటరమణ

శివరాత్రి పండుగను పురస్కరించుకొని ముందస్తుగా రాయదుర్గం రూరల్ సీఐ డి.హిరేహాళ్ బొమ్మనహాళ్, కనేకల్లు మండలాల ఎస్.ఐ.లు గురుప్రసాద్ రెడ్డి, నబి రసూల్, నాగమధు లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం సిద్దాపురం, హెచ్ ఎస్ తాండ గ్రామాల పరిధిలో ఇనుపు కొండల్లో వెలిసిన గవిసిద్దేశ్వర ఆలయంలో స్థానిక పోలీసులు భక్తుల దర్శనం సౌకర్యార్థమై భారీకేడ్లు తదితర సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా గవిసిద్దేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ అధికారులు, కమిటీ సభ్యులు తో పాటు బందోబస్తు నిమిత్తం బ్యారికేడ్స్ ఏర్పాట్లు, క్యూ లైన్లు తదితర సౌకర్యాల విషయమై సమాలోచనలుచేసి స్వామి వారి దర్శన సమయం లో భక్తులకు సౌకర్యాలు కలగకుండ ఏర్పాట్లపై చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు.

# మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దు

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టూటౌన్ సీఐ రెడ్డప్ప

మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని, క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని టూటౌన్ సీఐ రెడ్డప్ప సూచించారు. శుక్రవారం స్థానిక కొత్తపేట బాలికల ఉన్నతపాఠశాలలో పోక్సో చట్టం బాల్యవివాహాలు, ఈవ్ టీజింగ్ చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి చదువుపై అధిక ఒత్తిడి తీసుకోకూడదని, ఏవిధమైన అవివేకపూరిత చర్యలకు పాల్పడరాదన్నారు. ఏదైనా అసౌకర్యకరమైన ఘటనలుజరిగితే వెంటనే తల్లిదండ్రులకు కానీ ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్ ప్రాముఖ్యతను తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయానికి 100, 102. బాల్యవివాహాల సమాచారం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సైబర్ నేరాల కోసం 1930 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో గుర్తింపు

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినిలు

విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు నిస్తుందని ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాల అబివృద్ధి కమిటి చైర్మన్ బండివేణుగోపాల్, ప్రిన్సిపల్ వనితవాణిలు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం కాలేజ్‌లో సరస్వతి పూజా కార్యక్రమాన్ని విద్యార్థినిలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిని ఇష్టపడి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. అప్పుడే మీరు చదువుకున్న కళాశాలకు, తల్లిదండ్రులకు ప్రతిష్టలు తెచ్చినవారవుతారన్నారు. ఇప్పటికే కళాశాలలో విద్యతోపాటు క్రీడలలో రాణిస్తున్నారన్నారు. అనంతరం దాత వెంకటేశులు ప్రతిఏడాది నగదుగా ఇచ్చే రూ.21వేలను ఇంటర్ పరీక్షాఫలితాల్లో ప్రతిభ కనబరచిన విద్యారులకు ప్రథమ బహుమతికింద రూ.2వేలు, ద్వితీయ బహుమతికింద రూ.1000 అందజేశారు. అనంతరం విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దాసరివెంకటేశులు, పల్లెంవేణుగోపాల్, అధ్యాపకులు ప్రభాకర్. మల్లికార్జున, పెద్దన్న, మునుస్వామినాయుడు, రామాంజునరెడ్డి, మహాలక్ష్మి, సునీత,వనిత, పద్మజ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ ఉద్యోగులకు ప్రభుత్వం చేయూత

కనేకలు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఆనందం వ్యక్త పరుస్తున్న 108 సిబ్బంది

ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి మరియు పైలెట్ లకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతం కు అదనంగా ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడంతోబాటు ఐదునుండిపది సంవత్సరాలపాటు సర్వీస్ పూర్తిచేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు ఈ.యం.టి మరియు పైలెట్లు అందరూ ఆనందం వ్యక్తపరిచారు. ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్138 సిఐటియు అనుబంధం ఉద్యోగ సంఘం సీఎం చంద్రబాబు నాయుడుకి మరియు భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పాంప్లేట్ లను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేము చేస్తున్న విధినిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని 108 వాహన సిబ్బంది తెలిపారు.

# బాధిత కుటుంబానికి చిలకం చేయూత

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



బాదిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, నగదును అందజేస్తున్న జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి

పట్టణంలోని తిక్కస్వామినగర్ కు చెందిన వెంకటలక్ష్మీ ఇంటిలో మూడు రోజుల క్రితం విద్యుత్ షార్క్ సర్క్యూట్ తో ఇంటిలోని వస్తువులు,సామాగ్రి, నిత్యావసర సరుకులు పూర్తిగా కాలిపోయిన విషయం విధితమే. దీంతో రూ.1.50లక్షదాకా నష్టం వాటిల్లింది. ఈ విషయంతెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి బాదితురాలి ఇంటికి శుక్రవారం వెళ్లి పరార్శించి రూ.5వేలు నగదుతోపాటు 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ఆయనభరోసా ఇచ్చారు.

# బాల్య వివాహ రహితంగా అనంతపురం జిల్లాను తీర్చిదిద్దుదాం

## - ఐసీడీఎస్ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనంతపురం బాల్య వివాహాల రహితంగా తీర్చిదిద్దుదామని ఐసీడీఎస్ ఉరవకొండ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి అన్నారు. పట్టణంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంవద్ద శుక్రవారం బాల్య వివాహ విముక్తి రథంను ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్‌తో కలిసి జండా ఊపి ప్రారంభించి ప్రతీజ్ఞ చేయించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ప్రచార రథం పట్టణ ప్రధాన ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరుగకుండా గట్టి నిఘా కొనసాగించడం జరుగుతోందన్నారు. 3 నెలల పాటు గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. బాల్య వివాహాలవల్ల కలిగే అనర్థాలు, చట్టపరంగా అమలయ్యే శిక్షలపై విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతీజ్ఞ చేస్తున్న సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి, ఎంఈడీవో బి.వి.రవిప్రసాద్ అంగన్‌వాడీ సిబ్బంది

# బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించడానికి మానసిక ప్రశాంతత అవసరం

## - ఒత్తిడి నిర్వహణపై జరిగిన ప్రత్యేక శిక్షణలో యోగ గురువు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ ఛైర్మెన్, యోగ గురువు నాగమల్లి ఓబులేష్



శిక్షణకు హాజరైన డీలర్లతో యోగ గురువు నాగమల్లి ఓబులేష్

వ్యవసాయ రంగంలో డీలర్ల పాత్ర కీలకమైందని వృత్తిపరమైన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలంటే మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని జై కిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్, యోగ గురువు నాగమల్లి ఓబులేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆత్మ కార్యాలయంలో శుక్రవారం డీలర్లకు నిర్వహించిన (డిప్లొమ ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్) శిక్షణ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒత్తిడి నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమ కో ఆర్డినేటర్ ఆదినారాయణ పర్యవేక్షణలో జరిగిన శిక్షణలో నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ ధ్యానం అనేది కేవలం ఆధ్యాత్మిక ప్రక్రియ మాత్రమే కాదని మెదడును చురుగ్గా ఉంచి నిర్ణయాత్మక శక్తిని పెంచే ఒక విజ్ఞానం అన్నారు. డీలర్లు వ్యాపారవేత్తలుగానే కాకుండా రైతులకు సరైనసలహాలిచ్చే పారా ఎక్స్‌టెన్షన్ వర్కర్లుగా ఎదగాలని అందుకు యోగశిక్షణ ఎంతోతోడ్పడుతుందన్నారు. ఓంకారధ్యానం మనస్సును ఏకాగ్రం చేస్తుందని, శ్వాస క్రియలు తక్షణ ఒత్తిడిని తగ్గించేందుకు ఉపయోగపడుతాయని ప్రాణాయామ పద్దతులను వివరించారు.

# ఆర్థిక బకాయిల సాధనకై 17న వియజవాడలో యుటీఫ్ రణభేరి 2.0

## - ప్రాచార జీపుజాతను ప్రారంభించిన రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్



ఉరవకొండలో యుటీఎఫ్ రణభేరి జీపుజాతను ప్రారంభిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఆర్థిక బకాయిల సాధనకై ఈనెల 17వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీ యుటీఎఫ్) రణభేరి 2.0 కార్యక్రమానికి పెద్దఎత్తున ఉపాధ్యాయులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎన్.దేవేంద్రమ్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, ఎస్.వి.వి.రమణయ్య పిలుపునిచ్చారు. రణభేరి 2.0 విజయవంతం కోరుతూ చేపట్టిన ప్రచార జీపు జాతను శుక్రవారం ఉదయం వారు ఉరవకొండ పట్టణంలోని యుటీఎఫ్ కార్యాలయంవద్ద నుండి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పీఆర్‌సీ కమీషన్ నియామకం చేపట్టాలని, 29శాతం ఐఆర్ ప్రకటించాలని, 11వ పీఆర్‌సీ బకాయిలు విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, సరెండర్ లీవ్ బకాయిలు అందించాలని, పదవీ విరమణ పొందిన వారికి గ్రాట్యూటీ చెల్లింపులు చేపట్టాలని, మెమో 57 అమలు, సీపీఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్ మెడికల్ బిల్లులు చెల్లించాలన్న డిమాండ్లతో రణభేరి 2.0 జరుగుతోందన్నారు. జీపు జాత ఉరవకొండ, బొమ్మనహాల్, డి.హీరేహాల్, రాయదుర్గం, కళ్యాణదుర్గం మండలాల్లో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా బాధ్యులు రాఘవ, సంజీవ, శేఖర్, సుబ్బరాయుడు, చంద్రమోహన్, రామాంజినేయులు, బండయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు గోవిందరాజులు, లింగమయ్య, మూడు మండలాల బాధ్యులు ప్రసన్నకుమార్, రాంబాబు, శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా తాగునీటి పైప్‌లైన్ మరమ్మతులకై తవ్విన గుంత..!

## - పాఠశాల పక్కన ఇంత నిర్లక్ష్యమేంటని ప్రశ్నిస్తున్న స్థానికులు

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



తాగునీటి పైప్‌లైన్ మరమ్మతుల కోసం ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది తవ్వి వదిలేసిన దృశ్యం

పట్టణంలోని 14వ వార్డు ఉద్దానప్ప పడమర ప్రాథమిక పాఠశాల పక్కన ప్రధాన రోడ్డులో తాగునీటి పైప్‌లైన్ మరమ్మతులకై ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది తవ్వి వదిలేసిన గుంత ప్రమాదకరంగా మారింది. మరమ్మతుల పేరుతో గుంతను తవ్వి దాన్ని పూడ్చకుండా అలాగే వదిలేసిన ఫలితంగా పాఠశాలకు వచ్చి వెళ్లే చిన్నారులు, కాలనీ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రిళ్లు గుంతను గమనించకుండా రాకపోకలు సాగించే అనేక మంది ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురై గాయపడ్డారు. ఏదైనా జరుగరానిది జరుగక ముందే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గుంతను పూడ్చి వేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పరిగి ఫిబ్రవరి 13(ప్రభాత వార్త):



మృతుడు శ్రీరాములు

పరిగి మండలంలోని శ్రీరంగ రాజుల పల్లి లో శ్రీరాములు( 43) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది ఎస్సై రంగడు యాదవ్ తెలిపిన వివరాల మేరకు శ్రీరంగరాజు పల్లి లో ఉండు నంజప్ప కుమారుడు శ్రీరాములు ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు ఇతనికు ఒక భార్య ఒక కుమార్తె కుమారుడు ఉన్నట్టు తెలిసింది, ఇతను గతంలో మద్యానికి బానిసై తర్వాత వదిలివేసి తీవ్ర మనస్థానికి, ఒత్తిడి కి గురై రెండు సార్లు ఆత్మ హత్య ప్రయత్నం చేయగా మిత్రులకు విషయం తెలిసి నిలువరించారు, గత బుధవారం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాక పోవడం తో ఆచూకీ కోసం కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు వెతికిన ప్రయోజనం లేక పోవడం తో శుక్రవారం పోలీసులు చరవాణి లొకేషన్ ఆధారంగా గుర్తించి విగత జీవిగా పడి ఉన్న మృత దేహాన్ని కనుగొన్నారు, మృతుడి తల్లి హనుమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలియ పరిచారు.

# భూముల రీసర్వే ప్రాజెక్టును సద్వినియోగం చేసుకోండి - తహసిల్దార్

అమరాపురం ఫిబ్రవరి 13 ప్రభాత వార్త



మాట్లాడుతున్న తహసిల్దార్ దృశ్యం

మండల పరిధి లోని బసవనపల్లి, కే శివరం గ్రామ పంచాయతీ పరిధి లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీ సర్వే ప్రాజెక్టుపై రీ సర్వే గ్రామ సభను శుక్రవారం తహసిల్దార్ లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, మండల సర్వేయర్ పుట్టరాజు, బసవనపల్లిలో స్థానిక సర్పంచ్ నరసింహప్ప, మండల క్లస్టర్ కో కన్వీనర్ టిడిపి యువ నాయకుడు మంజు తారక్, పంచాయతీ టీడీపీ కన్వీనర్ చంద్రనాయక్, వీఆర్వో శివన్న, కే శివరంలో తాసిల్దార్ మరియు అధికారుల బృందంతో పాటు డీలర్ రమేష్, వీఆర్వో సత్యవ్రత, మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల యొక్క భూములను రీ సర్వే ప్రాజెక్టు ద్వారా హద్దులను చూపించడానికి కృషి చేస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రిసర్వే యొక్క ఉద్దేశాలు వాటి ఉపయోగాలను రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ మరియు మండల సర్వేయర్ పుట్టరాజులు వివరించారు. అనంతరం రి సర్వే పై ర్యాలీని నిర్వహించారు. రి సర్వే ప్రాజెక్టు గ్రామ సభలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం, పిల్లలకు నులిపురుగుల నివారణ మందు అవసరం.

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



పోస్టర్ను విడుదల చేస్తున్న నాయకులు, వైద్య సిబ్బంది

ఆరోగ్యవంతమైన సమాజం స్థాపించడం కోసం పిల్లలకు నూలి పురుగుల నివారణ మందులను వేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది కోరారు. 1సంఖి నుండి 19 సంఖి లోపు పిల్లలు , కిశోర బాల బాలికలకు ఆల్బెండజోల మాత్రలు వేయించుకోవాలని వారు సూచించారు. మండల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలల్లో ఈ మాత్రలను సరఫరా చేస్తామని ,17 వ తేదీన వేయించుకోనీవారికి మాపప్ రోజు 24 వ తేదీన వేసున్నారని, కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పిల్లల్లో పోషకాహారలోపం, రక్త హీనత వల్ల నీరససంగా ఉంటారు. పిల్లలు శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారనీ. ఈ సందర్భంగా పోస్టర్ను విడుదల చేశారు. ఈ సమావేశంలో మండల ఎంపీపీ ఎ.వి.రమణారెడ్డి పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.యస్.వి.నాగ దుర్గాదేవి ఎంఈఓ ప్రసాద్ , ఈవో విఆర్ఆర్డి సి.హెచ్.ఇందిరా బాల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణేష్ రెడ్డి సిహెచ్ఓకె.శివరామ్,సూపర్‌వైజర్లుఆర్.చంద్రకళ,బి.వి.రమణ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 17 చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేద్దాం

## యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు



.రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రణభేరి పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం పట్టణం నార్త్ ప్రైమరీ పాఠశాల నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళ్యాణదుర్గం మండలానికి చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ రణబేరి 2.0 లో భాగంగా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, మంత్రులకు వినతి పత్రం ఇచ్చేందుకు ఫిబ్రవరి 17 న ఛలో విజయవాడ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ మాట్లాడుతూ పిఆర్ సి కమిషన్ వెంటనే నియమించాలని, ఐ ఆర్ 29 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగుల ఆర్థిక డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, రాష్ట్ర కౌన్సిలర్లు గోవిందరాజులు, లింగమయ్య, జిల్లా కార్యదర్శులు ఓబులేష్ అర్జున్ ,సంజీవ కుమార్, శేఖర్, చంద్రమోహన్ ,సుబ్బరాయుడు, రామాంజనేయులు ,జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ అబ్దుల్ వహాబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## స్కూల్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్

పెనుకొండ ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)



స్కూల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.మారుతి ప్రసాద్,పి.జయకృష్ణ వర్కింగ్ మరియు అసోసియేట్ ప్రెసిడెంట్స్ సి.నరేష్ కుమార్, మక్కిశెట్టి కుమార్ ఓ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ బలోపేతం లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం చేపట్టిన మన బడి మన భవిష్యత్తు" కార్యక్రమంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని పాఠశాలల మోలిక సదుపాయాలు మెరుగుపడితేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అలాగే అసెంబ్లీలో పిఆర్సీ కమిషన్ నియామకంపై తక్షణ ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే 30 మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా పెండింగ్‌లోవున్న నాలుగు డిఎలను వెంటనేచెల్లించాలని కోరారు. మూడు సంవత్సరాలుగా పెండింగ్లో వున్న సరెండర్ లీవ్ బిల్లులు ,ఇతర పెండింగ్‌బకాయిలను వెంటనేవిడుదలచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఉద్యోగులకు న్యాయంగారావాల్సిన ఆర్థిక ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.2018 2019 సంవత్సరాల డిఎ బకాయిలు కొంతమందికి మాత్రమే చెల్లించారని మిగిలినవారికి కూడా చెల్లించాలని, వివిధ కారణాలతో డిఎ అరియర్‌బిల్లులు సబ్మిట్ చేయని వారికి మరియు ఖజానా కార్యాలయం వారు తిరస్కరించిన డిఎఅరియర్ బిల్లులు రీసబ్మిషన్ చేయుటకు ప్రభుత్వం మరొక అవకాశంకల్పించి అందరికీ న్యాయంచేయాలన్నారు.పిఆర్సీ విషయం లో ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరుబాట తప్పదని .పిఆర్సీ విషయంలో ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరుబాట తప్పదని జిల్లా నాయకులు ప్రదీప్ కుమార్,విశ్వమోహన్ రెడ్డి,శంకర, జి.శ్రీనివాసులు, సౌజన్య, కృష్ణా నాయక్,కె.మారుతి, కిష్టప్ప,రుద్రేష్ తదితరులు హెచ్చరించారు.

